# కలిమి లేములు

ఒరే! రామిగా! నీకు ఇంత పాడుబుద్ధి ఎట్లా పుట్టిందిరా? ఆ చంద్రహారం నీ గుడిసెలో ఎక్కడ దాచుకుంటావురా? నీ కూతురికి ముస్తాబు చేద్దామనుకుంటున్నావా? మీలాంటి గతిలేని వాళ్లకు చంద్రహారం వేసుకొనే హక్కు ఎక్కడిదిరా? ఎంతలో మాయం చేశావురా. నీవు ఇంత గజదొంగవని నేను ఇంతవరకూ తెలుసుకోలేక పోయాను చెప్పరా ...చెప్పు లేకుంటే ఇవ్వాళ నీకు మూడిందన్న మాటే....

అమ్మగారూ...నేను పదేళ్లనుండి తమ పాదాల దగ్గర పడుంటాను. ఎప్పుడైనా ఈ ఎదవపని చేశానాండీ? తమ ఉప్పూ, పులుసూ తింటూ మీకే అన్యాయం తలపెడతానండీ? ఆ గొలుసు నాకు తెల్దండి. నాను దొంగతనం సేయనేదండీ... నామాట నమ్మండి అంటూ గజగజా వణికి పోతున్నాడు రామయ్య.

ఒరే! రామిగా! అంతేనంటావా? అన్నాడు పరంధామయ్య సూటిగా రామయ్య కళ్లల్లోకి చూస్తూ....

నువ్వు మంచి మాటల్తో ఎందుకు చెప్తావురా? నీతోనా, నీతల్లో జేజెమ్మతోనా నిజం చెప్పిస్తానంటూ రాముడిమీద ఉరికాడు పరంధామయ్య క్రోధంగా...

బాబుగోరూ నాను గొలుసు తీయలేదండీ అబ్బా అబ్బా .. నన్ను కొట్టకండి బాబుగోరూ నేను ఏ పాపం పున్నెం ఎరగనండీ. బగవంతుడిమీద ఒట్టేసి చెపుతున్నానండీ... నాను గొలుసు తీయలేదండీ బాబుగోరూ....

నోర్ముయ్. దొంగవెధవా .. చంద్రహారం నీవు తీయకపోతే నీ బాబు వచ్చి తీశాడా? మర్యాదగా యిచ్చెయ్. లేకపోతే తోలు వల్చేస్తాను ఎక్కడ పెట్టావు చెప్పు నేను కొట్టటమే కాదు పోలీసులచేత ఎముకలు విరగ్గొట్టిస్తాను. త్వరగా చెప్పు అంటూ జుట్టుపట్టుకొని కర్రతో కొడ్తున్నాడు ఒళ్లూపై తెలియకుండా పరంధామయ్య.

నాన్నా....నాన్నా.. ... ఎందుకు నాన్నా పాపం రాముణ్ణి అట్లా కొడతావు. కొట్టొద్దు నాన్నా రాముడు దొంగపని చేయడు నాన్నా

ఔను సినబాబూ.........నాను దొంగపని చేయలేదు. బగమంతుడిమీద ఒట్టేసి చెపుతున్నా సినబాబూ...

బాబూ నీవు అడ్డం తప్పుకో నీకు తెలియదు. దొంగతనం చేసినవాడు చేశానంటాడా అన్నాడు ఒగురుస్తూ పరంధామయ్య.

శశిశ్రీ

శ్రీనివాసూ! నీకు తెలియదు. నీవు ఇటురా. రామిగాడే తీశాడు. చితకబాదితే వాడే ఎక్కడ దాచాడో చెపుతాడు. తప్పు చేసినపుడు ఎవరైనా శిక్ష అనుభవించవలసినదే అంటూ హుంకరించింది మంగమ్మ.

అమ్మా! రాముడు మంచివాడే వాణ్ణి తిట్టకు ఎప్పుడూ అపని చేయనివాడు ఇప్పుడు ఎట్లా చేస్తాడే అమ్మా అన్నాడు శ్రీనివాసు మెల్లగా...

నోర్ముయ్! గుడ్డొచ్చి పిల్లలకు చెప్పినట్లు మాకు చెపుతున్నావ్ అంటూ చేయిపట్టుకొని ప్రక్కకు నెట్టేశాడు పరంధామయ్య శ్రీనివాస్ క్రింద పడిపోయాడు పరంధామయ్య రాముణ్ణి కొడుతున్నాడు.

నాన్నా! రాముణ్ణి కొట్టవద్దు నాన్నా అంటూ ఏడుస్తూ దగ్గరకు వెళ్లబోయాడు మళ్లీ. అంతలో మంగమ్మ శ్రీనివాసుని పట్టుకొని దూరంగా వెళ్లింది. అంతలో ఫోను మ్రోగింది

వెధవ నీవు నేను కొడితే ఎట్లా చెపుతావ్ పోలీసుల కప్పజెపుతాను వుండు ఎముకలు విరగ్గొడతారు. అప్పుడుగాని బయటపెట్టవు ఫోను చేస్తానుండు అంటూ వెళ్లి రిసీవర్ని అందుకొన్నాడు.

హలో.

హలో. పరంధామయ్యగారేనా?

ఔను, ఎవరు మాట్లాడేది?

నేను సబిన్స్పెక్టర్ని మాట్లాడుతున్నాను

(తరువాయి 2వ పుటలో)

అందమునకు, మన్నికకు

జయంతి శంకర్

బనియన్లనే వాడండి

తయారుచేయువారు :-

కల్యాణ్ హొజైరీస్

తెనాలి

## కలిమి లేములు

(4వ పుట తరువాయి)

ఓరిఓరి నీవట్రా....ఔనుగాని ప్రకాశ్ నీవు వెంటనేరావాలి. మానౌకరు రామిగాడు చూశావ్ ఇవ్వాళ ఒకపెద్దపనిచేశాడు.

ఏమిటది?

మాయావిడ చంద్రహారం దొంగిలించాడు. వెధవని నేనెన్నికొట్టినా చెప్పటం లేదు.

ఔను దొంగతనం చేయనివాడు ఎన్నికొట్టినా ఎట్లా తీశానని చెపుతాడు.

ఏమిటీ. నీవనేదీ......?

ఔనురా...మీబావమరిది ధర్మారావు ఆ చంద్రహారం రమణ్‌లాల్‌షాపు దగ్గరఅమ్ముతుంటే అనుమానమొచ్చి మాకుఫోనుచేశాడు తీరాచూస్తే వాడుమీ బావమరిదని తెలసింది. ఇప్పుడువాడు మా కష్టడీలోనే వున్నాడు నివు వెంటనేరావాలి.

అరి ఎంతపని జరిగిందిరా......? సరే ఇప్పుడే బయలుదేరివస్తాను, నమస్తే

ఏమే మంగా మంగా...చూశావ్ ఎంత పనిజరిగిందో .. మీ తమ్ముడే చంద్రహారం దొంగిలించాడట. రమణ్‌లాల్‌షాఫ్ దగ్గర అమ్ముతుంటే దొరికాడు పోలీస్ స్టేషన్‌లో వున్నాడు ఇన్స్‌ఫెక్టర్ ఫోనుచేశాడు.

అయ్యో ఏంతపని చేశారండీ వాణ్ణిజైల్లో పెడతారేమో వద్దని చెప్పండీ వాడికేమీతెలియదండీ వెళ్ళివెంటనే తీసుకురండి

ఔను పాతికేళ్ళున్నాయ్. వాడికామరి తెలియదు. పాపం అమాయకుడు రామిగాణ్ణి అనవసరంగా చావగొట్టేశాను.

పోనీలెండి కొడితేకొట్టారు వాడు దొంగిలించాడనుకొని కొట్టాము మనకేమన్నా సరదా ఏమిటి? వెళ్ళితొందరగా తీసుకరండి ధర్మారావుని జైల్లో పెడతారేమో .. అంది కంగారు పడుతూ....

'అమ్మా....తప్పుచేసినపుడు ఎవరైనా శిక్ష అనుభవించాలని ఇంతకుముందే గదమ్మా చెప్పావు. ఇప్పుడు ధర్మరావు మామయ్య చంద్రహారం దొంగిలించాడుకదా జైల్లో పెడితే ఏం? అన్నాడుకోపంగా' శ్రీనివాస్. మంగమ్మ మాట్లాడలేక పోయింది. ఏమే పోలీసు స్టేషనుకు వెళ్లొస్తానే అంటూ పరంధామయ్య వెళ్తూ రాముణ్ణి జాలిగా చూశాడు.

అమ్మా! రాముడు మనింట్లో నౌకరీచేస్తున్నాడు వాణ్ణిదొంగ అన్నాపరవాలేదు. నీవు తిట్టినా, నాన్నా కొట్టినా మనల్ని ఎవరూ ఏమీ అనరు. మనంవున్నవాళ్లం. పాపం చూడవే రాముడు ఎట్లాకుమిలికుమిలి ఏడుస్తున్నాడో? అంటూ రాముడి దగ్గరకువెళ్ళి రాముడూ ఏడవకు. ఊరుకో. అనికన్నీళ్లు తుడిచాడు.

'సినబాబుగోరూ...' అని శ్రీనివాసుని పట్టుకొని రాముడు బావురుమని ఏడ్చాడు.

'రాముడూ...నీవు పేదవాడివి అంతే నీవు దొంగవుకావు. చంద్రహారం మా మామయ్య దొంగిలించాడు. పోలీసు స్టేషను నుంచి ఫోనువచ్చింది. మానాన్న వెళ్లారు. జరిగినదానికి నీవుఏమీఅనుకోవద్దు మానాన్న హింసించినందుకు నిన్ను క్షమాపణ వేడుతున్నాను.

సినబాబుగోరూ అంతమాట అనకండి నాను దొంగతనం సేయలేదని తెలిసింది అదే సాలండీ. పెట్టినవోరు కొట్టినా తిట్టినా కట్టం ఏటండీ. అన్నాడు కళ్ల తవాలుతో తుడుచుకొంటూ....

రాముడూ...అంటూ శ్రీనివాస్ వచ్చే దుఃఖాన్ని మ్రింగుతూ రాముణ్ని కౌగలించుకొన్నాడు.

ఆకలిమిలేముల కమనీయ బంధమేమో!

★

---

## ప్రకటన

మ॥ శ్రీ శ్రీకాకుళం జిల్లా మున్సబు మెజిష్ట్రేటు కోర్టులో

S C 253/65 OEp 43/67

డిక్రిహోల్డరు : యెందుచిన్నమ్మి

Vs

జడ్డిమెంటు డెట్టారు : గొల్లంగి నీలన్న

డిక్రి హోల్డరుకు, జడ్జిమెంటు డెట్టారు వద్దనుండి రావలశిన డిక్రిమొత్తముని వసూలు పర్చుటకుగాను, శ్రీకాకుళంజిల్లా. శ్రీకాకుళం తాలూకా, నరసన్నపేటసబు రిజిష్ట్రేషను కొమనాపల్లి గ్రామంలోయున్న జె.డి. తాలూకు యీ దిగువఆస్తులు తే.19-2-1968 దీని పగలు గం॥ 10 నుండి 5 వరకు పై కోర్టులో వేలంకాబడును.

1వ అయిటము.

సర్వేనె 163/2 బి పూరా 0,084 హెక్టర్లు విస్తీర్ణములో పడమరదిశ 0-24 హెక్టర్లు విస్తీర్ణముగల మెట్టతోటకు హద్దులు.

తూర్పు : కురమానశిమ్మయ్యతోట

దక్షిణ : దుంగపాన్న, అప్పన్న తాలూకు మెట్టు

పడమర : పండూరు వెంకయ్యతోట

ఉత్తరం : పొన్నానకన్నయ్యమెటుపల్లంతో

2వ అయిటము.

పట్టానె 243రు, సర్వేనె 174/1రు, 0-112 హెక్టర్లు విస్తీర్ణముగల మెట్టు తోటకు హద్దులు.

తూర్పు: నీరుపారెబెలు

దక్షిణ : మెండ లింగయ్య, మెండ పాపన్నగార్ల మామిడితోట

పడమర : నంద్యాన సుబ్బదితాలూకు మెటుగుడ్డె

ఉత్తర : గేదెల సూరన్న వగయిరాలు మెట్టు

జి. ఎన్. జగదానందం

డిక్రిహోల్డర్లు అడ్వొకేటు